# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 14 | జూలై | 2024 | పేజీలు : 8




### ఉగ్ర మాతగా అమ్మవారు

శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఎనిమిదవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు



2 లో

# గిరిజన ప్రాంతంలో ఉన్నా సమస్యలను పరిష్కరిస్తాం

కొత్త పోడు కొట్టడం మానేసి ప్రతి ఒక్కరూ భాధ్యతగా మొక్కలను పెంచాలి

త్వరలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది

లింగాల గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి సీతక్క



తాడ్వాయి జులై 13మేజర్ న్యూస్ సూర్య : గిరిజన ప్రాంతంలో ఉన్నా సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని,కొత్త పోడు కొట్టడం మానేసి ప్రతి ఒక్కరూ భాధ్యత గా మొక్కలను పెంచాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో మంత్రి మిగతా 2లో..

## శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, జులై 13, మేజర్ న్యూస్: శాంతియుత వాతావరణం లో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. మొహర్రం, తొలి ఏకాదశి పండుగలు సమీపిస్తున్న వేళ సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి పరిరక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్న శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య మిగతా 2లో..

## మండలం ఏర్పాటాయే కార్యాలయాల ఊసే లేకపాయే

పేరుకే పరిమితమైన ఇనుగుర్తి మండలం

ఒకే కార్యాలయానికి పరిమితమైన ఇనుగుర్తి మండలం

ఉన్న కార్యాలయంలో కూడ పూర్తిస్థాయి సిబ్బంది లేక ఇన్చార్జిలతో నడిపిస్తున్న వైనం




7 లో

## కేయూలో అర్ధరాత్రి ఉద్రిక్తత

హాస్టల్లో పెచ్చులూడిన స్లాబ్

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



2 లో



2 లో

## బొగత జలపాతానికి పోటెత్తుతున్న పర్యాటకులు

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

ఆటోను ఢీ కొట్టిన కంటైనర్

ప్రమాదంలో ముగ్గురు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు



4 లో


# కేయూలో అర్ధరాత్రి ఉద్రిక్తత

## పెచ్చులూడిన హాస్టల్లో స్లాబ్ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



హసన్ పర్తి, జూలై 13, మేజర్ న్యూస్ : కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం అర్ధం రాత్రి కలకలం రేగింది. పోతన మహిళా హాస్టల్లో స్లాబ్ పెచ్చులూడి బెడ్స్ పై పడ్డాయి. ఈ ఘటనలో విద్యార్థినిలకు తృటిలో ప్రమాదం తప్పింది. దీనితో అర్ధరాత్రి విద్యార్థినులు రోడ్డెక్కారు. పోతన హాస్టల్ ఎదుట నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి హాస్టల్ కు చేరుకొని విద్యార్థినులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే హాస్టల్ లో నిత్యం సమస్యలతో ఇబ్బంది పడుతున్నామంటూ విద్యార్థినులు రిజిస్ట్రార్ను బంధించే యత్నం చేశారు. తెల్లవారే వరకూ విద్యార్థినుల నిరసన కొనసాగింది. ఇటీవలే ఫ్యాన్ ఊడిపడి విద్యార్థిని తలకు తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే.

## బొగత జలపాతానికి పోటెత్తుతున్న పర్యాటకులు



వాజేడు జూలై 13 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తూ అందాలను వెదజల్లుతుంటే పర్యటకులు అందాలను చూసి మంత్రముగ్ధులవుతున్నారు ఆ గుట్టలపై నుంచి జాలువారే నీరు తెల్లని నురుగు వలె తుంపర్లు తుంపర్లుగా నీటి బిందువులు వస్తుండడం చూసి పర్యటకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ జలపాతం లోని కొలనులో పర్యటకులు జలకలాడుతూ కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేస్తున్నారు. వీకెండ్ కావడంతో పర్యటకులు పెద్ద ఎత్తున రావడంతో బొగత జలపాతం పరిసర ప్రాంతాలు పోటెత్తాయి

## కురుస్తున్న వానలు.. జోరందుకున్న వరి నాట్లు



వెంకటాపురం నూగూరు జులై 13 సూర్య మేజర్ న్యూస్: వర్షాకాలం సహకరించడంతో పాటు అల్పపీడనద్రోణితో వర్షాలు పడడంతో వాగులు వంకలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. సామాన్యుడు వ్యవసాయం ప్రత్యేక చొరవ తీసుకొని సెంటు భూమి నుండి ఎరకాల వరకు వరినాట్లు వేసుకుంటే వ్యవసాయ సీజన్ జోరుగా జరుగుతుందని చెప్పాలి. వరినాట్లు వేయడంలో మహిళలు ప్రత్యేక పాత్ర అని చెప్పాలి. ఇప్పుడున్న సమయంలో టెక్నాలజీ కొత్తతరమైన వ్యవసాయ పద్ధతులు చేపట్టినా చివరికి కూలీలతో వరినాట్లు వేయడంలో ఉన్నంత సంతోషం రైతుకు ఎక్కడా లేదని చెప్పాలి. చేతిన్లాతో లాభసాటి వ్యవసాయం జరుగుతుందని ఇప్పటికీ పెద్దపెద్ద భూస్వాములు సైతం కూలీలపై ఆధారపడి మహిళల కూలీలతో వరినట్లు వేయడం ప్రతి గ్రామంలో ప్రాధాన్యత సంతరించు కుంటుంది. ప్రతి సంవత్సరాన్ని బట్టి వ్యవసాయ శాఖక రైతులకు ఎలాంటి ట్రైనింగ్ ఇచ్చిన యాంత్రిక పద్ధతులు ఉపయోగించి పంట రాబడి తక్కువ ఉంటుందని చాలామందికి అపనమ్మకం.గ్రామాలలో వర్షాకాలం సీజన్లో వ్యవసాయ కూలీలు వరినాట్ల విషయాలలో మహిళలు జోష్గా పనిచేస్తారు. భూమి యజమాని నుండి ఎకరాకు గుత్తకాడికి మాట్లాడుకొని మూట సభ్యులుగా ఏర్పడి వరినాట్లు వేయడం సాగిస్తుంటారు. ఈ కాలం ఖరీఫ్ సీజన్లో వరినాట్లు మహిళలకు మంచి కూలీ రేట్లు పలకడంతో వారి మొహంలో సంతోషం వ్యక్తం అవుతుంది. సీజన్లో కొద్దిరోజుల పాటు జరిగే వ్యవసాయ వరినాట్లు మహిళలు ప్రత్యేక శ్రద్ధతో నాట్లు సాగిస్తారని వ్యవసాయదారుల నమ్మకం. అలాగే వెంకటాపురం మండలం లో మగవారు కూలీలుగా మండలాల్లో నాట్లు చేయడానికి మగ పురుష కూలీలతో మన గ్రామాలలో మహిళా కూలీలు పోటీపడి వ్యవసాయ వరినాట్లు వేయడం గమనార్హం.

# గిరిజన ప్రాంతంలో ఉన్నా సమస్యలను పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి

అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ , ఎస్పీ శబరీష్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి.శ్రీజ లతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగాల , లవ్వల,బందాల,కొడిశాల గ్రామాలకు చెందిన ప్రజల నుంచి పోడు భూములు పట్టాలు,జీసీసీ డిపో ఏర్పాటు, రోడ్స్,కరెంట్, బస్సు రవాణా, సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పోశాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు మెరుగైన వైద్య సౌకర్యం లభిస్తుందని ప్రస్తుతం ప్రారంభమైన వర్షాలతో సీజనల్ వ్యాదులు వచ్చే అవకాశం ఉన్నందున డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని గిరిజన ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, వికలాంగులకు సదరం క్యాప్ , ఏర్పాటు చేస్తామని తెలిపారు.మహిళలకు మీసేవ కేంద్రాల ఏర్పాటు,మహిళ్ల శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు పై అవగనాకల్పించి వారికి ప్రోత్సాహం అందిస్తామని మహిళలు ముందుకు రావాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,తాడ్వాయి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ అప్పయ్య,పసర సిఐ రవీందర్,తాసిల్దార్



రవీందర్,ఎంపీడీవో సుమన వాణి,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్,మాజి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రమాతగా అమ్మవారు



హనుమకొండ, జూలై 13, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారు శనివారం ఉగ్ర మాతగా జ్ఞాన శక్తిని శివ దూతీమాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్ర కాళీ దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకు న్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన తరువాత అమ్మవారి ఉత్సవ మూర్తులతో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ఉగ్ర మాత నిత్యా గాను షోడ శ్రీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని శివదూతీ మాత గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. దశ మహా విద్యల లోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమికి తిధికి అధిదేవత ఉగ్రమాత అని ఉగ్రమాత ను ఉగ్రతారా అని కూడా అంటారని శ్రీ రాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు. షోడ శ్రీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మ వారు జ్ఞాన శక్తిని శివదూతమాత గా ఆలంకరించి ఆరాధించారు. శివదూతి అమ్మ వారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్ని చక్కబడతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మొదటి పేజీ తరువాయి..

అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా పండుగల వేళ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు వివిధ మత పెద్దలు , అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ చరిత్ర ఉన్న మన ఓరుగల్లు నగరంలో ప్రజలందరు పండుగలను సోదరభావంతో కలిసి జరుపుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకతని, ముఖ్యంగా పండుగల సమయంలో ప్రతి ఒక్కరు ఇతర మతాలను గౌరవిస్తూ పండుగులను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం గంజాయిపై పోలీస్ కమిషనర్ ప్రస్తావిస్తూ మతాలు ఏవైనా ముందుగా తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని, ప్రధానంగా తమ పిల్లల కార్యకలాపాలతో పాటు వ్యవహారశైలిపై పెద్దలు గమనించాలని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలనకు అన్ని మతాల వారు తమ వంతు సహకారాన్ని అందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, ఏసిపిలు దేవేందర్ రెడ్డి,నందిరాం నాయక్, తిరుమల్తో పాటు ఇన్స్పెక్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతికి శ్రీరామ భజన మండలి భక్త బృందం



గణపురం జులై 13 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామ చంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి సభ్యుల భక్త బృందం శనివారం తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరి వెళ్లారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి శ్రీరామ భజన మండలి సభ్యుల బృందం తిరుమల తిరుపతి లో సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా 20 మంది భక్త బృందం తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ పిలుపుమేరకు సేవ కోసం బయలుదేరి వెళ్లారు.

# తల్లి పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

గీసుగొండ జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా శాఖ పిలుపు మేరకు 'మా కే నామ్ పర్ ఏక్ పెడ్' తల్లి పేరుతో ఒక మొక్కదేశవ్యాప్తంగా ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త విధిగా, సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి గ్రామంలో, విద్యాలయాలు ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు గీసుకొండ మండల కేంద్రంలోని కాటమయ్య గుడి ,జిల్లా పరిషత్ హై స్కూల్ , గ్రామంలోని శ్రీ బసవేశ్వర శివాలయం ఆవరణలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని, సమాజంలోని ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి పర్యావరణ హితంకై కృషి చేయాలని తద్వారా మాత్రమే సంపూర్ణ వికసిత్ భారత్ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్ ,మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ విక్రమ్, జిల్లా కార్యదర్శి



మోలుగురి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పగడాల రాజకుమార్ ,సీనియర్ నాయకులు కూతురు రాజు ,డాక్టర్ రాజిరెడ్డి ,ఆకుల వెంకన్న ,రాజేష్ ,గుల్లపల్లి గిరిధర్ ,చంద్రమౌళి, స్థానిక నాయకులు కత్తి రమేష్, కత్తి వెంకటేశ్వర్లు, కందికొండ ప్రదీప్, కందికొండ రాజు, ములుక సత్య నారాయణ ,చాపర్తి అనిల్, చపర్తి నవీన్, కోట ఏలియా, వటుకుల గోపి, డోలె స్వామి, చిలువేరి యాదగిరి, లక్ష్మారెడ్డి ,గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు బిక్షపతి, బొమ్మగాని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు



గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని కొమ్మాలా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా చాడా కొమురారెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బాధ్యతలు తీసుకుని డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అని,గత టిడిపి ప్రభుత్వ హయాంలో నర్సంపేట నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, మచ్చ లేని నాయకుడుగా పేరు ఉన్న రేవూరి కి మంత్రి పదవి ఇవ్వాలని కొమ్మలా ఆలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజలు చేసినట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయతలిచి పరకాల శాసన సభ్యుడైన రేవూరి ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వాంకుడోతూ మణి గోపాల్ , ప్రభాకర్ ,వెంకటేశ్వర్లు,తాటికొండ నరేందర్, కూస రమేష్ ,హలవత్ వీరన్న, నల్ల సురేష్ , సతీష్ ,నాగబాబు ,రవీందర్ రెడ్డి, మంద రమేష్, గాదం సుదర్శన్ , జీతురం మహేందర్ రెడ్డి, దూల ఉపేందర్,మక్కన శ్రీనివాస్ ,రాజు , ,జె రవి ,బాదావత్ రమేష్ ,వాంకోడోతూ రాజేందర్ ,కోలా వేణు, రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు జూలై 13 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని వెంగంపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆంగోత్ ఈర్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా గ్రామ మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు ఉప సర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి దహనసంస్కార ఖర్చులనిమిత్తం 7000 ఏడువేల రూపాయలు అందించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు , ఈ కార్యక్రమంలో , థాటిరెడ్డి రాఘవరెడ్డి, ఎర్రబోతుల యాదగిరి, గుగులోత్ చక్రు, గుగులోత్ మంగీలాల్,నానబాల సాయిలు,జరుపుల బిక్కు,బొడ్డు సంతోష్, పాల్గొన్నారు

## గ్రామ గ్రామాన వైద్య శిబిరం

వాజేడు జూలై 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కొమరం మహేంద్ర ఆదేశాల మేరకు పల్లె దావకాన వైద్యాధికారిని డా. జ్ఞానస ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రతి ఇంటి చుట్టూ నీటి నిలవలు ఉంచా ఒక్కకూడదని ఒకవేళ ఉన్నట్లయితే వాటిని వెంటనే తరలించాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలోని వ్యాధిగ్రస్తులకు టెస్టులు చేసి వారికి కావలసిన మందులను అందజేశారు .ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కోటిరెడ్డి ఏఎన్ఎం రాజేశ్వరి ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు



# ఆదరణకు నోచుకోని కీర్తినగర్ లోని నల్ల పోచమ్మ ఆలయం

### ఆలయప్రాంగణం ఆవరణలో వ్యర్థ పదార్థాలు,చెత్తా చెదారం

### ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తుల విన్నపం

గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య): కీర్తినగర్ 16 డివిజన్ లో ఉన్న (పాత)నల్ల పోచమ్మ ఆలయాన్ని పట్టించుకునే నాధుడు లేడు.కోరిన కోరికలు తీర్చే మహిమగల తల్లిగా పేరు ఉన్న ఆలయం పై చిన్నచూపు ఉంది. కీర్తినగర్





కాలనీలో చాలా ఆలయాలు ఉన్న ఈ ఆలయం పై పట్టింపు లేదు.ఆలయ ప్రాంగణం అంత చెత్త,చెదారం వ్యర్థ పదార్థాలు పిచ్చి మొక్కలు పెరిగి, అస్త్యవస్యంగా , అపరిశుభ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఆలయానికి ప్రహరి గోడ,నీటి సౌకర్యం, విద్యుత్ లేకపోవడంతో ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు.ఎవరైన దాతలు,ప్రజాప్రతినిధులు ఆలయం పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# భయపడే ప్రసక్తే లేదు : గుడిసె వాసులు

వాజేడు జూలై 13 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలం లోని గుడిష వాసులు గత పది నెలలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నామని కొందరు స్వార్థపూరితమైన ఆలోచనలు చేసి పార్కుల పేరుతో తమ గుడిసెలను తొలగించాలని చూస్తున్నారని అది కరెక్ట్ కాదని గోదావరి ముంపుకు గురై నివాస స్థలం లేకపోవడంతోనే ఇక్కడ గుడిసెలు వేసుకొని ఉంటున్నామని మాకు ప్రభుత్వం నివాస స్థలాలు కేటాయించకపోగా మేము వేసుకున్న గుడిసెలను తొలగించాలని అధికారులను పంపి అమాయకులైన గుడిసె వాసులు మహిళలు అని చూడకుండా వారిపై దురుసుగా ప్రవర్తించారని స్వార్థపరులు చేసే కుట్రలకు తమ అంతా సిద్ధంగా ఉన్నామని కేసులకు భయపడేది లేదని ఉంటే భూమి మీద ఉంటాం లేకపోతే జైల్లో ఉంటామని హెచ్చరించారు. ఎంతటి పోరాటానికైనా సిద్ధమని సిపిఎం పార్టీ ఎప్పుడు వెన్నంటు ఉంటుందని మీడియా ముఖంగా తెలియజేశారు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి జజ్జరి దామోదర్ బచ్చల కృష్ణ బాబు గుగ్గిళ్ళ దేవయ్య కుమారి సౌమ్య తోలేం ముత్తయ్య మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.





## కిట్స్ వరంగల్ కళాశాలలో ముగిసిన ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం

### కొత్తగా ఎంపికైన ఫ్యాకల్టీకి సమగ్ర శిక్షణను అందించాం ప్రిన్సిపల్ కే. అశోక రెడ్డి

హసన్ పర్తి, జులై 13, మేజర్ న్యూస్ : కిట్స్ వరంగల్ లో ఇటీవల కొత్తగా ఎంపిక కాబడిన ఫ్యాకల్టీ కి ఐ,క్యూ,ఏ,సీ – ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం ముగిసింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు నూతనంగా ఎంపికైన ఫ్యాకల్టీ కి బోధన పరంగా మెలకువలు, విద్యార్థుల నిర్వహణ, ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ, టైం మేనేజ్మెంట్, సాంకేతిక నైపుణ్య అభివృద్ధి తదితర విషయాల పట్ల వారం రోజులపాటు శిక్షణను ఇచ్చామని తెలియజేశారు.ఈ శిక్షణ నూతనంగా ఎంపికైన ఫ్యాకల్టీకి బోధనాపరంగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంలో ఎన్ఆర్ఐ పుట్టినరోజు వేడుకలు



జఫర్ గడ్, జులై 13 మేజర్ న్యూస్ (సూర్య): ఉన్నత చదువుల కోసం అమెరికాల చదువుతున్న మామిడాల సాయి చరణ్ అనే విద్యార్థి పుట్టినరోజు వేడుకలు శనివారం మండలంలోని మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంలో ఆయన తల్లిదండ్రులు జరిపారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రానికి చెందిన మామిడాల వెంకటేశ్వర్లు కావ్య దంపతుల కుమారుడైన సాయి చరణ్ గత రెండు సంవత్సరాల క్రితం ఉన్నత చదువులకు అమెరికా వెళ్లి మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగం ఉద్యోగం చేస్తూ జూలై 13 తన పుట్టినరోజు సందర్భంగా మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమ పిల్లలకు పండ్ల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గతంలో కోవిడ్ సమయంలోనూ అనాథ పిల్లలకు అండగా అన్నదాన నిర్వహించాలని రాబోయే రోజుల్లో మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమానికి తమ వంతు సాయం అందజేస్తామని వారి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లోనే ఉపేందర్, బోనగిరి శ్రావణ్ కుమార్, సురేష్, సత్యనారాయణ, ఆశ్రమ ఇన్చార్జ్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు

గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లో వన మహోత్సవంలో భాగంగా అంగన్వాడీ సెంటర్ ఆవరణలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్ మొక్కలు నాటారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కోలా నిర్మల,ఆశా కార్యకర్తలు రాణి, అరుణ,రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి



### ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

### ప్రతి నెల ఒకసారి ఆసుపత్రి తనిఖీ చేస్తా

### ఆసుపత్రికి స్టాప్ సమయానికి రావాలి

### నేరుగా ఆసుపత్రిలో పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని తెలుసుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

కమలాపూర్ జూలై 13 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలనీ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలనీ హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ బిడ్డ పుడితే 12000 ఆడబిడ్డ పుడితే 13000 తో పాటు కెసిఆర్ కిట్టు ను ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నారని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాప్ సమయానికి రావాలని లేకపోతే



కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఒకసారి అకస్మాతిగా తనిఖీ చేయడం జరుగుతుందని వారికి తెలియజేశారు. తనిఖీకి వచ్చినప్పుడు సమయానికి రాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారికి నమ్మకం కలిగించాలని కోరారు. ఆసుపత్రికి తన సహాయ సహకారాలు ఉంటుందని తెలియజేశారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సూపరిండెంట్ డాక్టర్ నరేష్, డాక్టర్లు రవి, విజిత, వరుణ్, భానుచందర్, వరుణ్ మాధవ్, నర్సింగ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

ఏటూరునాగారం జూలై 13 (మేజర్ న్యూస్ సూర్య) : జాతీయ రహదారి నిత్యం రక్తసితం అవుతుంది. శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు ఆటో డ్రైవర్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు భూపాలపట్నం జాతీయ రహదారిపై శనివారం రాత్రి 8 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాజేడు నుండి ఏటూరు నాగారంకు వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కట్టెనర్ ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వాజేడు మండలానికి చెందిన కాకర్లపూడి సత్యనారాయణ రాజు (75), అతని





భార్య సత్యవతి (70), ఆటోడ్రైవర్ తలండి నాగరాజు సంఘటన స్థలంలోని మృతిచెందారు. ఈ ప్రమాదంలో కాకర్లపూడి సత్యనారాయణ కూతురు అనిత, మరో వ్యక్తి రాజిరెడ్డి ఇద్దరు గాయపడగ అత్యవసర చికిత్స నిమిత్తం అనితను జిల్లా కేంద్రానికి హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, రాజిరెడ్డిని మాత్రం ఏటూరునాగారంలోని ఆసుపత్రికి తరలించారు. కాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తాజుద్దీన్ సూర్య ప్రతినిధికి తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన కంటైనర్ వాహనాన్ని డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోగా సుమారు 12 కిలోమీటర్లు దూరంలో గ్రామస్తులు గుర్తించి వాహనాన్ని అడ్డగించారు.



## రాజవీరయ్యకు ఘన నివాళులు



పరకాల, జూలై 13, మేజర్ న్యూస్: బిజేపి నాయకులు పరకాల 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తండ్రి కొలనుపాక రాజవీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రాజవీరయ్య పార్థివ దేహానికి పరకాల నియోజకవర్గం బిజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , హుజురాబాద్ నియోజకవర్గ ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కౌన్సిలర్ రాజభద్రయ్య ను పరామర్శించారు. కార్యక్రమంలో మార్త బిక్షపతి, ఆర్పి జయంత్ లాల్, కౌన్సిలర్లు దేవునూరి మేఘనాథ్, గాజుల నిరంజన్, సిరంగి సంతోష్, దొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్, ఆశాల పల్లి మాజీ ఎంపిటిసి యాదగిరి రావు, పగడాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేస్‌లో వెంకట్ రెడ్డి..?

### ఎమ్మెల్యే గెలుపుకై అహర్నిశలు కృషి చేసిన వెంకట్ రెడ్డి

### 36 ఏళ్ల రాజకీయ జీవితంలో పదవులు ఆశించని కాంగ్రెస్ సీనియర్ నేతగా గుర్తింపు

### నాగారంలో 77 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ మొదటి సర్పంచ్‌గా వారి తాత

### కాంగ్రెస్ పార్టీలో వారి కుటుంబానికి ఒక చరిత్ర




పరకాల రూరల్ జూలై 13 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో పరకాల మండలం నాగారం గ్రామ రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి వైపే అన్నదాతలు మొగ్గు చూపుతున్నట్లు పలు గ్రామాలలో అన్నదాతల నోట చర్చ నీ అంశంగా మారుమోగుతున్నది. కాంగ్రెస్ పార్టీలో వీరి కుటుంబానికి ఒక ఘన చరిత్ర ఉన్నదని స్వాతంత్రం వచ్చిన మొదటి సంవత్సరం కాంగ్రెస్ పార్టీ మొదటి సర్పంచిగా పరకాల మండలం నాగారం గ్రామంలో వారి తాత వెంకట్ రెడ్డి గెలుపొందడం జరిగింది.ఆనాటి నుండి నేటి వరకు వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అంకితం కావడం జరిగింది.వారి తండ్రి చిట్టి రెడ్డి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసేవాడు. అని పలువురు వాపోతున్నారు అదే విధంగా ప్రస్తుతం రాజిరెడ్డి కుమారుడు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి వారికి ఓటు



హక్కు కలిగి 36 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో తనదైన శైలిలో చురుగ్గా పనిచేస్తూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరి గెలుపు కోసం కృషి చేసిన సీనియర్ నాయకుడిగా కాంగ్రెస్ నేతగా నిలిచాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులలో మరియు కార్యకర్తలలో ఒక గుర్తింపు తెచ్చుకున్న నేతగా మిగిలాడు. అసెంబ్లీ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాత్రి పగళ్ళు కష్టపడుతూ ఎంతో కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల శాసనసభ్యులుగా గెలిపించుకోవడం లో వారి పాత్ర ఉంది. ఇంత రాజకీయ భవిష్యత్తు కలిగిన చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డికి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఇస్తే అన్నదాతలకు న్యాయం జరుగుతుందని రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ కావున రైతుల బాధలు తెలుస్తాయి కావున రైతు బిడ్డ అయినా వెంకటరెడ్డికి మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు.

# గాంధీనగర్‌లో గంజాయి దందా

### గంజాయి రవాణా చేస్తున్న బీహార్ గ్యాంగ్ అరెస్ట్

### 6 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

### ముగ్గుని రిమాండ్ కు తరలించిన పోలీసులు ఒకరి పరార్

### పూర్తి వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరె

### గంజాయి ముఠాను అరెస్టు చేసిన గణపురం పోలీసులను అభినందించిన ఎస్పీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం జులై 13 మేజర్ న్యూస్: గాంధీ నగర్ లో గుట్టుగా గంజాయి వ్యాపారం చేస్తున్న బీహార్ గ్యాంగును చాకచైఖ్యంగా గణపురం పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో





ఆయన మాట్లాడుతూ బీహార్ గౌరీ గ్రామం, పర్కండి హిస్సా మండలం, నలందా జిల్లా కు చెందిన గణేష్ టాకుర్ మింటు కుమార్ చందన్ పాశ్వాన్ లో ను అరెస్టు చేయగాఉత్తరప్రదేశ్ కు చెందిన ప్రదీప్ పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రదీప్ మినహా ముగ్గురు వ్యక్తులు ఒకే గ్రామానికి చెందిన వారు కాగా వారు రైస్ మిల్లులో పనిచేస్తున్నట్లు వివరించారు శనివారం ఉదయం 7 గంటలకు గంజాయి రవాణా జరుగుతుందనే పక్కా సమాచారం మేరకు ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి తన సిబ్బందితో కలిసి గాంధీనగర్ క్రాస్ రోడ్ వద్దకు వెళ్లి వాహనాల తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనబడగా, వారిని కస్టడీలోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఒక బ్యాగు ఉండగా, అందులో దాదాపు 1/2 కేజీ గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నివాసముంటున్న అద్దె గది గాంధీనగర్ క్రాస్ కి వెళ్లి తనిఖీలు చేపట్టగా గదిలో దాచిపెట్టిన మరో ఐదున్నర కేజీల గంజాయి మరో నిందితుడుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని. వీరు బీహార్ చెందిన వారిగా గుర్తించామన్నారు. దాదాపుగా ఆరు నెలలుగా చెల్పూర్ లోని రైస్ మిల్లులో పని కోసం వచ్చి జల్సాలకు అలవాటు పడి



పనిచేస్తున్న డబ్బులు సరిపోకపోవడంతోగతంలో పరిచయం ఉన్న ప్రదీప్ అనే వ్యక్తికి కాంటాక్ట్ అయ్యి అతని వద్ద గంజాయి కొనుగోలు చేస్తూ ఇక్కడకు తెచ్చిఎక్కువ రేట్లకు అమ్ముతూ వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటుపడ్డారనీ విచారణలో ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు అనంతరం పంచనామా నిర్వహించి సీజ్ చేసిన 6 కేజీల గంజాయినీ ముగ్గురు వ్యక్తుల్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు నిందితుల్లో ఒకరైన ప్రదీప్ పరారీలో ఉన్నట్లు ఎస్పీ అన్నారు.

### పోలీసుల కష్టాన్ని గుర్తించండి సమాచారం ఇవ్వండి

ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కష్టపడుతుందనీ, గంజయిపై ప్రత్యేక నిఘా పెట్టి గంజా నిర్మూలనకు కృషి చేస్తుందనీ, గంజాయి సంబందించిన ఏ సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా గాని స్థానిక పోలీసు అధికారికి చేరవేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### పోలీస్ అధికారులకు అభినందనలు

ఆరు కేజీల గంజాయి పట్టుకోవడాలో ఉత్తమ విధులు నిర్వర్తించిన భూపాలపల్లి డిఎస్పి ఏ.సంపత్ రావు, చిట్యాల సిఐ డి.మల్లేష్, గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి సిబ్బంది నేతాజీ.శ్రీనివాస్ ల ను ఎస్పి కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించి, రివార్డు ప్రకటించారు.

# మండలం ఏర్పాటాయే కార్యాలయాల ఊసే లేకపాయే

**మండలం ఏర్పాటు అయ్యి19 నెలలు గడుస్తున్న పూర్తి స్థాయిలో ఏర్పాటు కాని కార్యాలయాలు**

**ఇనుగుర్తిలో కానరాని పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు**

**పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు ఒక మండలంలో తాహసిల్దార్ కార్యాలయం ఇంకో మండలంలో**

**పూర్తిస్థాయి కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ చొరవ తీసుకోవాలి**

**ఎన్నో నిరాహార దీక్షలు, ఆమర నిరాహార దీక్షలు, పాదయాత్రలు, రాస్తారోకోలు, పంటవార్పులు,**

**పోలీస్ కేసులు, మంత్రులకు, అధికారులకు వినతుల వెల్లువా ప్రతిఫలమే ఇనుగుర్తి మండలం**

**ఇనుగుర్తి మండలం ఏర్పాటు కోసం చిన్నాల కట్టయ్యది ఎంతో కృషి.**

**వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక చొరవ వల్ల ఏర్పాటైన ఇనుగుర్తి మండలం**

**రెండు మండలాల కార్యాలయాలకు తిరుగలేక సామాన్య ప్రజల ఇక్కట్లు**

**చరిత్రకు,చరిత్రకారులకు ఉద్యమాలకు, ఉద్యమకారులకు, కవులకు, కళాకారులకు,రాజకీయ నాయకులకు,**

**పారిశ్రామికవేత్తలకు, జాతీయ స్థాయి క్రీడాకారులకు పుట్టినిల్లు ఇనుగుర్తి**

**పూర్తిస్థాయిలో వివిధ కార్యాలయాల ఏర్పాటు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న మండల ప్రజలు**

ఇనుగుర్తి, జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో 1983లో పరిపాలన సౌలభ్యం కొరకు అప్పటి ప్రభుత్వం కొన్ని మండలాలను ఏర్పాటు చేసింది. అదే క్రమంలో ఇనుగుర్తిని మండలం చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది కొన్ని అనివార్య కారణాలవల్ల మండలం ఏర్పాటు కాలేకపోయింది.ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిపాలనను ప్రజలచేంతకు చేరవేయడానికి 2016లో కెసిఆర్ ప్రభుత్వం 10 జిల్లాల తెలంగాణను తొలుత 31 జిల్లాలుగా ఆ తర్వాత 2019లో 33 జిల్లాలుగా ఏర్పాటు చేసారు. అదే సమయంలో 2016లో పరిపాలన సౌలభ్యం పేరిట కొన్ని మండలాలను ఏర్పాటు చేసింది. అందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మేజర్ రెవెన్యూ గ్రామపంచాయతీ అయినా ఇనుగుర్తి పేరు లేకపోవడంతో గ్రామ ప్రజలు నిరుత్సాహపడ్డారు. దీంతో గ్రామ ప్రజలు మండల సాధనయే ధ్యేయంగా పెట్టుకొని 2016 నుండి ఇనుగుర్తి మండల సాధన సమితి పేరుతో ఎన్నో ఉద్యమాలు, ఆమరణ నిరాహార దీక్షలు, రాస్తారోకాలు, ధర్నాలు, పాదయాత్రలు, వంట వార్పు కార్యక్రమాలు వాటర్ ట్యాంకులు,సెల్ ఫోన్ టవర్లు ఎక్కి నీరసనలు తెలియజేసి మంత్రులకు,అధికారులకు పలుమార్లు వినతులు కూడా ఇచ్చారు. చివరికి తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి ఇనుగుర్తి, అయ్యగారి పల్లి, కోమటిపల్లి, చిన్న ముప్పారం, చిన్న నాగారం, లక్ష్మీపురం, చీన్య తండా, పాత తండ, పెద్ద తండ, మీట్యా తండ, లాలు తండ, కాసీ రాం తండ లతో కూడిన 12 గ్రామపంచాయతీలను కలుపుకొని 04/12/2022 రోజున ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు చేసింది. ఇదంతా ఒక విషయం అయితే మండలం ఏర్పాటయ్యాక కేవలం ఒకే కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, ఏర్పాటుచేసిన తహాసిల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది లేకుండా ఇన్చార్జిలతో నడిపించడం అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఇదిలా ఉండగా ఏదైనా బైండోవర్ కేసులు వస్తే నెల్లికుదురు, కేసముద్రం మండలం నుండి పోలీసు అధికారులు వచ్చి ఇనుగుర్తి మండల తాహాసిల్దార్ ముందు బైండోవర్ చేయాల్సి వస్తుంది. ఇలా రెండు మండలాల నుండి పోలీసు అధికారులు ఇనుగుర్తి మండలం కు రావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంకు వెళ్లే సామాన్య ప్రజల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. నూతనంగా ఏర్పాటు అయినా ఇనుగుర్తి మండలం లో 17,850 పైచిలుకు ఓటర్లు, 40,000 పైగా జనాభా, 12 గ్రామపంచాయతీలు, సుమారు 10 కి




పైగా తండాలు,చారిత్రక ఆధారాలు, కవులు, కళాకారులు, ఒక రాజ్యసభ సభ్యుడు, ఒక మాజీ ఎమ్మెల్సీ, ఒక ఐపీఎస్ అధికారి, ఒక భారత వాలీబాల్ మాజీ కెప్టెన్, గొప్ప గొప్ప పారిశ్రామికవేత్తలు ఇవన్నీ ఉన్నా కూడా కార్యాలయాల ఏర్పాటులో జాప్యం జరుగుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇకనైనా పూర్తిస్థాయి వివిధ కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చేయాలని ఇనుగుర్తి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

### తక్షణమే పూర్తిస్థాయిలో అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**దీకొండ వెంకన్న, పిఎసియస్ చైర్మన్**



ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని అది వద్దిరాజు రవిచంద్ర చొరవల్లనే ఏర్పాటు అయిందని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 7 నెలలు గడుస్తున్నా ఇనుగుర్తి మండలాన్ని పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో అన్ని కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా వెనువెంటనే పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసి శాంతి భద్రతలను, చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న యువతను కాపాడాలని, అవసరమైతే కార్యాలయాల్ని అద్దె భవనాల్లో నడిపియాలని కొత్తగా ఏర్పాటు అయిన మండలాన్ని చిన్న చూపుతో చూడకూడదని అన్నారు.

## రోడ్లపై ఇసుక లారీల నిలుపుదలపై టీఎస్ఎం డిసిపిఓను నిలదీసిన సిపిఎం నాయకత్వం

వెంకటాపురం నూగూరు జులై 13 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నడుస్తున్న ఇసుక ర్యాంపుల వలన ప్రయాణికులు అనేక అవస్థలు పడుతూ వాహనాలు ప్రమాదానికి గురికావడంతో శనివారం నాడు పాత్రా పురం, గ్రామం నుంచి మండల చివర గ్రామాల వరకు రోడ్లకు ఇరువైపులా లారీలను నిలుపుదల చేయటం వలన 35 కిలోమీటర్ల వరకు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి అన్నారు, సిపిఎం నాయకత్వం పరిశీలనకు వెళ్లగా అటుగా వచ్చిన టీ.ఎస్.ఎం.డి.సి ,పి.ఓ శ్రీ రాముల వాహనాన్ని అడ్డుకొని, ఈ యొక్క ఇబ్బందుల గురించి ప్రశ్నించారు, దానికి బదులుగా పిఓ గారు సమాధానం చెబుతూ హెడ్ ఆఫీస్ నుంచి బల్కుగా (డి డి)





లు వందలాది లారీలు రావడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని ఆయన అన్నారు. రేపటి నుంచి నాలుగు రోజులపాటు లోడింగ్ నిలుపుదల చేస్తామని మండలంలో ఉన్న ర్యాంపుల, అనుగుణంగా ఇబ్బందులు తలెత్తకుండా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా లారీ డ్రైవర్ల దగ్గర ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్లు అదనంగా ఒక్కొక్క లారీకి 4000 రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని సిపిఎం నాయకత్వం పి ఓ దృష్టికి తీసుకెళ్లగా అట్టి విషయంపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో .సాంబశివ గ్యానం వాసు, కట్ల నరసింహ చారి ,కోకిల మాణిక్యం, బి విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



## రాజవీరయ్యకు ఘన నివాళులు



పరకాల, జూలై 13, మేజర్ న్యూస్: పరకాల మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తండ్రి కొలనుపాక రాజవీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రాజవీరయ్య పార్థివ దేహానికి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వరంగల్ కార్పొరేటర్ రావుల కిషన్ , బైరి శ్రావణ్, కౌన్సిలర్ బండి రాణి సదానంద గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శ్రీధర్, పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పంచగిరి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కుడా చైర్మెన్ పూజలు



గీసుగొండ జులై 13 మేజర్ న్యూస్ (సూర్య) మండలం లోని కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రాంరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఇనగాలకు ఆశీర్వచనం పలికారు.అనంతరం ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటలని, భవిష్యత్ తరాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సౌజన్య,నాయకులు చాడా కొమురారెడ్డి, శ్రీనివాస్ ,గోపాల్, ప్రభాకర్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసమే కార్డెన్ సెర్చ్

### ఎస్ఐలు పవన్, చక్రపాణి, తమాషా రెడ్డి

### సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్



మహాదేవపూర్ జూలై 13 మేజర్ న్యూస్ సూర్య : శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ , కాలేశ్వరం ఇన్చార్జ్ ఎస్ఐ చక్రపాణి ,పలిమెల ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు. మహాదేవపూర్ మండలం బెగ్లూరు గ్రామం లో కార్డెన్ సర్చ్ ద్వారా ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీలు నిర్వహించి శాంతి భద్రత పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కార్డెన్ సర్చ్ నిర్వహించమని



తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిషేధిత మత్తు పదార్ధాలు వినియోగం, మైనర్ డ్రైవింగ్, గుడుంబా, గంజాయి, మహిళలపై నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సరైన పత్రాలు లేని 19 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,యువకులు ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద



వర్ధన్నపేట.జూలై13(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా సందర్శించి చేస్తున్న దరఖాస్తుల నమోదు , సవరణను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలకు ఉచిత విద్యుత్ మరియు గ్యాస్ సబ్సిడీ కి లబ్ది అందని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకుని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు నమోదు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఇప్పటివరకు వరకు స్వీకరించిన దరఖాస్తులను తనిఖీ చేసి నమోదు చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,మండల తహశీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భీంపల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్

## సూర్య కథనానికి స్పందన

### మెడికల్ క్యాంపుకి 77 మంది హాజరు

కమలాపూర్ జూలై 13 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న వారిని ఎంపీడీవో గుండె బాబు స్వయంగా వారి ఇంటికి వెళుతూ వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. దీనిపై ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని సూర్య పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ శనివారం బీంపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపులో 77 మంది పాల్గొన్నారు తెలిపారు. అందులో పది మందికి ఫీవర్ ఉందని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. వారికి మూడు రోజులకు సరిపడా మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. మూడు రోజులకు కూడా తగ్గని యెడల



ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రి కి వెళ్లాలని సూచించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ తెలిపారు. గ్రామంలోని ప్రజలు కూడా వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఆశా కార్యకర్తలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.



